# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శనివారం | 15 నవంబర్ 2025 | పేజీలు 8





227 ప్రభుత్వ భూమిలో తహాశీల్దార్ మతీన్ నోటీసులిచ్చిన సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు..

# సర్వే నెం. 227 కబ్జాలో..!

# అధికారుల నిర్లక్ష్యమే..!

## రూ.30 వేలకోట్లు విలువైన ప్రభుత్వ భూమి పరిరక్షణలో "రెవెన్యూ వైఫల్యం..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 3 days show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq. yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుకు, దుండిగల్ తహాశీల్దార్ మతీన్ ఇచ్చిన నోటీసు ఇదే..

బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాల కబ్జా వ్యవహారంలో నేటికీ అధికారుల నిర్లక్ష్యమే కనిపిస్తోంది.. హైకోర్టు డైరెక్షన్‌తో 2024 అక్టోబర్ 29న విచారణ చేపట్టిన మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్.. ఏడాది పాటుగా ఇరువర్గాల వాదనలు, డాక్యుమెంట్‌ల పరిశీలన అనంతరం, 2025 అక్టోబర్ 29న మొత్తం "353.35 ఎకరాలు ప్రభుత్వ భూమిగా" సంచలన తీర్పును ప్రకటించడం సర్వత్రా హర్షధ్వానాలు మోగాయి.. అయితే 227 ప్రభుత్వ భూమిలో "ఖరీదైన కబ్జాదారులు" ఉండటంతో, పరపతిని ఉపయోగించి, అధికారుల అండతోనే, ఈ సర్కారీ జమీన్ కబ్జా అంటూ ఆరోపణలు లేకపోలేదు.. బహుదూర్‌పల్లి సర్వే నెం. 227 ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారంలో అధికారులే కీలక సూత్రదారులు అనడానికి బలాన్ని చేకూర్చే విధంగా అధికారుల నిర్లక్ష్యంపై కీలక అంశాలతో నేటి, "పెన్ పవర్ దినపత్రికలో" ప్రత్యేక కథనం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 14:

- బహుదూర్‌పల్లి 227 భూముల వ్యవహారంలో సంచలన అంశాలు..!
- అటు హైకోర్టు పరిధిలో ఉనా..! ఇటు నిషేధిత జాబితాలో ఉన్నా..! నిర్లక్ష్యమే..
- యధావిధిగా నిరంతరాయంగా అక్రమ రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ కొనసాగుతున్న వైనం...!
- ఓవైపు 22-ఎ నిషేధిత జాబితాలో ఉన్న భూమిని ధరణీ రిజిస్ట్రేషన్‌లు..
- 25 ఏళ్లుగా హైకోర్టు పరిధిలో ఉన్నప్పటికీ ఈనెల 4న కూడా మేడ్చల్‌లో రిజిస్ట్రేషన్‌లు..
- భూమి "స్వాధీనం" చేసుకోవడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యమా..? సహకారమా..?
- సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుకి నోటీసులిచ్చి ఏడాదిన్నర అయినా..! చర్యల ఊసేలేదు..!
- అదే షెడ్డు పక్కనే సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 60 లక్షలు "ఎస్‌డిఎఫ్" నిధుల మంజూరు..
- ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డుకి కలెక్టర్ ఆమోదం.. తహాశీల్దార్ సహకారం..!
- అధికారుల అవినీతికి నిదర్శనం.. 227 కబ్జాలో రెవెన్యూ చేతివాటం..? ..
- హైకోర్టు ఆదేశాలు, చట్టాలు.. సాధారణ ప్రజలకేనా..?

-2లో



బౌరంపేట్ వెళ్ళేదారిలో, సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో బస్సుల చాటున, షెడ్లు..

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను

# వైభవంగా నిర్వహిద్దాం

- రాష్ట్ర భవిష్యత్‌కు రోడ్‌మ్యాప్ రూపొందించుకోబోతున్నాం
- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్: 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025'కు వివిధ దేశాల ప్రతినిధులు వస్తున్న నేపథ్యంలో వారి భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. సమన్వయంతో వ్యవహరించి సమ్మిట్‌ను వైభవంగా నిర్వహిద్దామన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా.. డిసెంబరు 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025'పై చర్చించారు. డిసెంబరు 9న తెలంగాణ రైజింగ్–

-5 లో

# చట్ట ప్రకారమే పనులు చేపట్టండి


- అధికారం చెలాయిస్తే.. మేమేంటో రుచి చూపిస్తాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు హెచ్చరిక

హైదరాబాద్ పెన్ పవర్: హైడ్రాకు అధికారం ఉంటే.. అంతకంటే ఉన్నతమైన అధికారం తమకు ఉందని హైకోర్టు పేర్కొంది. మీరు అధికారం చెలాయిస్తే కోర్టు అధికారం ఏమిటో రుచి చూపించాల్సి ఉంటుందని, ఆ పరిస్థితి రానివ్వకూడదంటూ హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను శుక్రవారం హైకోర్టు హెచ్చరించింది. మంచి చేసి

-5 లో



# సర్వే నెం. 227 కబ్జాలో..! అధికారుల నిర్లక్ష్యమే..!


















ప్రస్తుతం బస్సులు ఉన్న చోటనే, గతంలో ఈ కంటైనర్‌లు పెట్టారు.. నాటి కూల్చివేతల ఫైల్‌ఫోటో..



ఇప్పుడు బస్సుల పార్కింగ్ ఆక్రమణ వద్ద, గతంలో ఈ కంటైనర్ ఏర్పాటును రెవెన్యూ కూల్చివేత.. ఫైల్‌ఫోటో..

**అదేంటో దుండిగల్ గండిమైసమ్మ మండలంలో రెవెన్యూ అధికారులు ఎవరైనా అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించడం, కబ్జాదారులకు అనుకూలంగా వ్యవహరించడం.. అన్నట్టు విధులు నిర్వర్తిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. మరోవైపు బహుదూర్‌పల్లి సర్వే నెం.227లో మొత్తం 353.35 ఎకరాలు ప్రభుత్వ పోరంబోకు భూమిగా నిర్ధారించినా..! కొత్త ఆక్రమణల తొలగింపులోనూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.. 1949 నుండి 227 ప్రభుత్వ భూమిగానే రికార్డులు, ఆధారాలు, ఉన్నాయని చెబుతున్న రెవెన్యూ అధికారులు, చర్యలకు వెనకడుగు వేయడానికి కారణం..? ప్రభుత్వ భూమి నిషేధిత 22-ఎ జాబితాలో ఉన్నప్పటికీ..! నిరంతర ప్రక్రియలో భాగంగా అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేస్తుంటే..! అధికారుల మౌనం ఆందోళన కరంగా తయారైంది..**

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227లోని 353 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారం మరింత హాస్యాస్పదంగా, మారింది.. సంబంధిత 227 మొత్తం సర్కారీ పోరంబోకు భూమిగా నిర్ధారించారు.. అదేదో ఈ ఒక్కసారి ఇచ్చిన, తీర్పు కాదు.. ఈ 25 ఏళ్ళలో 3 సార్లు ప్రభుత్వ భూమిగా ప్రకటించారు.. ఒకవైపు ఈ భూమి 22-ఎ నిషేధిత జాబితాలో ఉందని అధికారిక రికార్డులు చెబుతున్నాయి.. మరోవైపు ఈ భూమి గత 25 ఏళ్లుగా హైకోర్టు పరిధిలోనే ఉంది.. అయినప్పటికీ, 227 ప్రభుత్వ పోరంబోకు, భూమిలో నేటికీ అక్రమార్కులే రాజ్యమేలుతున్నారు.. ఖరీదైన కబ్జాదారులకు సహకరించడానికే అధికారులు మొగ్గు చూపుతున్నారు.. కబ్జాలను నియంత్రించక పోయినా..! అక్రమ రిజిస్ట్రేషన్‌లు కూడా, అరికట్టలేక పోతున్నారు, అందుకు ఉదాహరణగా 2025 నవంబర్ 4న కూడా మేడ్చల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు చేయడమే..! మరోవైపు అక్రమ షెడ్లకు, బస్సుల పార్కింగ్‌లతో ప్రభుత్వ భూముల ఆక్రమణకు, దుండిగల్ రెవెన్యూ అధికారులు బహిరంగంగానే సహకరిస్తున్నారని తేటతెల్లం అవుతుంది..



2024 నవంబర్ 25న సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుపై.. ఫోటోషూట్ చర్యల.. ఫైల్‌ఫోటో.. ప్రస్తుతం మళ్ళీ నిర్మించాడు..


## నోటీసులు ఇచ్చిన..! షెడ్డుపై చర్యలేవి..?

మేము అధికారులం..! మేం ఏం చెబితే అదే ఫైనల్.. అన్న చందంగా దుండిగల్ రెవెన్యూ అధికారులు "అప్పుడు-ఇప్పుడు" ఎప్పుడైనా అదేరుతో వ్యవహరిస్తున్నారు.. అందుకు బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వస్థలంలో "గడ్డం సురేందర్ రెడ్డికి చెందిన అక్రమ షెడ్డు" నిర్మాణం ప్రత్యేక నిదర్శనంగా చెప్పవచ్చు.. సురేందర్ రెడ్డికి పలుకుబడి కూడా బాగానే ఉందని, దానికి తోడు అధికారులకి జేబులు నింపడానికి వెనక్కి తగ్గడని నిరూపితమైంది.. ఏడాదిన్నరగా షెడ్డుపై చర్యలు లేకపోవడమే అందుకు ప్రత్యేక నిదర్శనం.. బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో, గడ్డం సాహితీ రెడ్డి తండ్రి గడ్డం సురేందర్ రెడ్డి, (తహశీల్దార్ నోటీసులో పేర్కొన్న విధంగా) 400 గజాల ప్రభుత్వ పోరంబోకు స్థలంలో 2024 ప్రారంభంలో అక్రమ షెడ్డును నిర్మించాడు, అధికారుల సలహాతో కొన్ని ఎలక్ట్రిక్ పరికరాలు కూడా ఉంచాడు.. అలాగైతే "అక్రమం సక్రమం" అవుతుందట.. ఈ అక్రమ షెడ్డుకు, ఇంతకు ముందున్న దుండిగల్ తహశీల్దార్ మతీన్, "2024 మే 7న నోటీసులు జారీచేశారు".. తహశీల్దార్ నోటీసు ప్రకారం పది రోజుల వ్యవధిలో

షెడ్డులో ఉన్న సామాగ్రిని తొలగించాలని, "2024 మే 17" వరకు సమయం ఇచ్చాడు.. ఇదంతాఏడాదిన్నర క్రితం మాట.. ఏమైందో ఏమో కానీ, అక్రమ షెడ్డు నిర్మాణ దారులు, తహశీల్దార్ మతీన్‌కి ముడుపులే, సమర్పించారో..? లేక పలుకుబడితో సిఫార్సులు చేయించారో..? తెలియదు కానీ..! సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుపై చర్యలు లేకుండా దుండిగల్ గండిమైసమ్మ రెవెన్యూ అధికారులను(పాత-కొత్త) బాగానే మేనేజ్ చేశాడని తెలుస్తోంది.. అందుకే ఏడాదిన్నరగా కాలయాపన చేయడమే, ముడుపులతో సరిపెట్టినట్టు స్పష్టమవుతుంది..

## అప్పుడు కంటైనర్‌లు- ఇప్పుడు బస్సులు..

దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం.227లో 353.35 ఎకరాలు, ప్రభుత్వ భూమిగా అధికారికంగా నిర్ధారించినా..! ఆక్రమణల తొలగింపులో అధికారుల జాప్యం పలు అనుమానాలకు తావిస్తోంది.. కబ్జాదారుల ఆగడాలకు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం తోడై, రూ. వేలకోట్లు విలువైన ప్రభుత్వ భూమి పరిరక్షణ గాలికి వదిలేస్తున్నారు.. బహుదూర్‌పల్లి చౌరస్తా నుండి బౌరంపేట్ వెళ్ళేదారిలో, సుమారు ఆరు నెలల క్రితం (తహశీల్దార్ మతీన్ హయాంలో) ఓ కబ్జాదారుడు 227 సర్కారీ జమీన్ చదును చేసి "కంటైనర్‌ల"తో ఆక్రమించారు.. పలుమార్లు పెన్ పవర్ వార్తా కథనాలతో, తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోలేదు.. చివరికి అడిషనల్ కలెక్టర్ ఆదేశాలతో, అక్రమంగా పెట్టిన కంటైనర్‌లను కూల్చేశారు.. ఇప్పుడు అదే స్థలంలో, ప్రభుత్వ భూమిని, ప్రైవేటు బస్సుల పార్కింగ్‌తో ఆక్రమించి, బస్సుల చాటున రెండు చిన్న షెడ్లను నిర్మించినా రెవెన్యూ అధికారులు, చర్యలు తీసుకోక పోవడం గమనార్హం.. సంబంధిత 227 ప్రభుత్వ భూమిలో బస్సుల పార్కింగ్‌లపై ప్రస్తుత తహశీల్దార్, ఆర్ఐ రజినికాంత్ దృష్టికి తీసుకెళ్ళినా, కాలయాపనతో చర్యలు తీసుకోకపోవడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..











# జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్‌కు కొత్త ఊపు..

# రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలతో కదం తొక్కిన శ్రేణులు

**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపుతో కాంగ్రెస్ పార్టీలో కొత్త ఊపు వచ్చింది. ఈ గెలుపుతో.. ఇక వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మనదే గెలుపు.. అంటూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. 2025 నవంబర్ 14 వ తేదీన జూబ్లీహిల్స్ బైపోల్స్ ఫలితంలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలవటంతో రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు కార్యకర్తలు, నాయకులు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్.. ప్రత్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ (బీఆర్ఎస్) పై మాగంటి సునీతా గోపినాథ్‌పై 24,658 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు కైవసం చేసుకున్నారు నవీన్ యాదవ్.కాంగ్రెస్ గెలుపుతో పార్టీలో కొత్త జోష్ కనిపిస్తోంది. గెలుపు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలతో విజయోత్సవాలు చేస్తున్నారు నాయకులు. ఎమ్మెల్సీ దయానంద్ గుప్త ఆధ్వర్యంలో కొత్త పేట ఓమ్ని చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు నిర్వహించాయి. పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకొంటూ ఉత్సవాలు నిర్వహించారు.

**జూబ్లీహిల్స్ లో:**

నవీన్ యాదవ్ గెలుపుతో జూబ్లీహిల్స్ లో సంబరాలు అంబరాన్నంటాయి. కౌంటింగ్ సెంటర్ కోట్ల విజభాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి యూసుఫ్ గూడలోని నవీన్ యాదవ్ ఇంటి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా రెహమత్ నగర్ సర్కిల్ లో బాణా సంచా పేల్చి సెలబ్రేషన్స్ చేసుకున్నారు కార్యక్రర్తలు. బోరబండలో భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో పాల్గొన్నారు. బోరబండ బస్టాప్ దగ్గర బాణా సంచా పేల్చి స్వీట్లు తినిపించుకుని సెలబ్రేషన్స్ చేసుకున్నారు. అటు షేక్ పేట్, మెహదీపట్నం, వెంగళరావు నగర్, ఎర్రగడ్డ మొదలైన ఏరియాల్లో పార్టీ ఆఫీసుల ముందు సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు భారీ ఎత్తున యూసుఫ్ గూడకు చేరుకుంటున్నారు. మరోవైపు అటు గాంధీ భవన్ లో కూడా సంబరాలు నిర్వహించారు నాయకులు, కార్యకర్తలు.

**మంచిర్యాల జిల్లాలో పాలభిషేకం:**

మందమర్రి మండలం రామక్రిష్ణపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందడంతో హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు

**మహబూబ్‌నగర్ జిల్లాలో:**

మహబూబ్‌నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాల్లో పాల్గొన్నారు ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి. అదే విధంగా భూత్పూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి స్టెప్పులేశారు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. ఇటు నిర్మల్ జిల్లా ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చౌక్ వద్ద టపకాయలు పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు పార్టీ శ్రేణులు.



**సిద్దిపేట జిల్లాలో:**

సిద్దిపేట జిల్లాలో జూబ్లీహిల్స్ గెలుపును కోలాహలంగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు కాంగ్రెస్ పార్టీ నేతలు. హుస్నాబాద్ లో హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ శ్రేణుల సంబరాలు చేసుకున్నారు.

**టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు పార్టీ నాయకులు.**

దుబ్బాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీఎత్తున చేరి సంబరాలు చేసుకున్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు సంబరాలు చేసుకున్నారు.

**రాజన్న సిరిసిల్ల జిల్లాలో:**

జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కు ప్రజలు పట్టాభిషేకం కట్టడంపై సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ప్రజా పాలనకే ప్రజలు మొగ్గు చూపారని, ఓటర్లు బీజేపీ, బీఆర్ఎస్ కు దిమ్మ తిరిగే షాక్ ఇచ్చారని అన్నారు వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడంతో ప్రజల సుఖసంతోషాలతో ఉన్నారని, ఎన్నికల సమయంలో కేటీఆర్ హైడ్రా ను బూచీగా చూపి పేరుతో ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారని, అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని, బీజేపీ, బీఆర్ఎస్ మాటలను ప్రజలు పట్టించుకోలేదని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడానికి జూబ్లీహిల్స్ ఎన్నిక శుభసూచకమని ఈ సందర్భంగా చెప్పారు.

**జగిత్యాల జిల్లాలో:**

కాంగ్రెస్ గెలుపతో సంబరాలు చేసుకున్నారు జగిత్యాల కాంగ్రెస్ నేతలు. ఎండపల్లి మండలం కొత్తపేటలో ఐకేపీ సెంటర్ ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు నమ్మకం ఉంది కాబట్టే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. ఈ గెలుపు నిదర్శనమే ప్రతిపక్షాలకు చెంపపెట్టు అని అన్నారు.

**కరీంనగర్ జిల్లాలో:**

శంకరపట్నం మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు డీజే సౌండ్స్ తో డాన్స్ లు చేస్తూ బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. జూబ్లీ హిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే గా గెలుపొందడంతో వేడుకలు చేసుకుంటున్నారు పార్టీ కార్యకర్తలు, అభిమానులు.



# బాలసదనంలో బాలల దినోత్సవం పాల్గొన్న సీపీ విజయ్ కుమార్

**హైదరాబాద్ పెన్ పవర్:** బాలల దినోత్సవ వేడుకలలో కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏం. విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ శారదా, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిఎంఅండ్ఎచ్ఓ ధనరాజ్, డిపిఓ వినోద్ కుమార్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి సాయి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని కృప భవనం, బాలసదనం, ఆశా జ్యోతి, శిశు గృహ, నిషన్ బాలసదనం పిల్లలు మరియు పాల్గొన్నారు. బాలసదనం చిన్నారుల నృత్య ప్రదర్శన తో అలరించారు. నిషన్ బాలసదనం పిల్లలు భగవద్గీత శ్లోకాలు ఆలకించారు. బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.మన దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ జయంతిని పురస్కరించుకుని వారికి చిన్నారులు అంటే అమితమైన ఇష్టం సందర్భంగా ఈ రోజు బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం. ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం బాగా తీసుకోవాలనీ రోజు వ్యాయామం చెయ్యాలని తెలిపారు. ఎప్పుడూ సేఫ్టీ గా ఉండాలంటే మీరు సమాజం లో అసభ్యంగా ప్రదర్శించే ప్రక్రియలను గుర్తించేలా పిల్లలకు గుడ్ మరియు బ్యాడ్ టచ్ ల గూర్చి తెలపాలని అధికారులకు తెలిపారు. మీ పాఠశాల, గురుకుల, సమాజంలో కానీ ఎక్కడ ఎలాంటి నేరాలు నమోదైన ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన 100 కి డయల్ చెయ్యాలని తెలిపారు. చైల్డ్ కేర్ సెంటర్ లో ఉంటున్నామని బ్యాడ్ ఫీలింగ్ ఉండకుండదనీ మీ కోసం ప్రభుత్వం వివిధ ఏజెన్సీలు ప్రోత్సాహం వారి సహకారంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. రోజు సమాజం లో జరిగే విషయాలు తెలుసుకోవడం కోసం న్యూస్ పేపర్స్, పలువురు పుస్తకాలు చదవాలనీ తెలుగు, ఇంగ్లీష్, హిందీ పలు భాషలు, చుట్టు పరిసరాలలో జరుగుతున్న విషయాలు నేర్చుకోవాలని నా యొక్క విజ్ఞప్తి. సబ్జెక్ట్ జ్ఞానం కాకుండా బయట విషయాలు సైతం నేర్పించాలని ప్రతి అధికారికి తెలిపారు. ప్రతి ఒక్కరికి జీవితలో ఎలా ఉండాలనుకుంటున్నారో ఒక కల ఉండాలనీ. ఆ కలనుసాకారం చేయడంకోసం ప్రతి రోజు కష్టపడితే లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. మేము కూడా క్విజ్, పేపర్స్, బయట కాంపిటీషన్ అన్ని చూసుకుంటూ చదువుకుని ఈ స్థాయికి వచ్చాము. ఆ భద్రత భావంతో ఉండకుండదు సమాజంలో చాలా అవకాశాలు ఉన్నాయి మంచి పేరు, లక్ష్యాన్ని చేరుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో చేరుకోవాలని బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ.అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు పిల్లలు ఆటలు బాగా ఆడాలనీ మంచి ఆహారాన్ని కడుపునిండా తినాలని, మంచిగా నిద్రపోవాలనీ జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకుని సమయం వృధా చేయకుండా చదవాలని తెలిపారు. అనంతరం బాలికల సంరక్షణకు సంబంధించిన పలు పోస్టర్ లను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

# బ్లూ కోల్ట్స్ విభాగంలో పురుషులతో సమానంగా రాణిస్తున్న మహిళా పోలీసు కానిస్టేబుళ్లు.!

**హైదరాబాద్ పెన్ పవర్:** ముందుకు సాగుతున్న మహిళా పోలీసులు ప్రజలతో పెంపొందుతున్న సత్సంబంధాలు..మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు విధుల్లో భాగంగా నిర్వహిస్తున్న స్థానిక సమావేశాలు సత్ఫలితాలిస్తున్నవి.పోలీసులకు సహకరిస్తున్న అన్నీ వర్గాల ప్రజలు కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం.

నేరాల నియంత్రణ, సమాచారం అందిన వెంటనే నేరస్థలానికి చేరుకొని సత్వర సేవలందించడం కోసం కరీంనగర్ కమీషనరేట్ లో 2016 డిసెంబర్ 04 వ తేదీన హైదరాబాద్ పోలీసు కమీషనరేట్ తరహా బ్లూ కోల్ట్స్ సేవలు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ వ్యాప్తంగా అప్పటి పోలీసు కమీషనర్ అయిన వి. బి. కమలాసన్ రెడ్డి ప్రారంభించారు. ఈ విభాగం ఏర్పాటుకు ముందు ఎక్కడైనా నేరం జరిగితే , పోలీసులకు సమాచారం తెలిసి వారు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి అరగంట నుండి గంట సమయం పట్టేది. ఈ సమస్యను నివారించి, ప్రజలకు అత్యవసర సమయాల్లో, క్షణాల్లో నేరాలు జరిగిన సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకునేలా బ్లూ కోల్ట్స్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. అయితే ఈ సేవలు ప్రారంభించి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన అనంతరం పోలీసులు అత్యవసర సమయాల్లో బాధితులను చేరుకునే సమయము దూరాన్ని బట్టి 05 నుండి 10 నిమిషాలకు తగ్గింది. ప్రస్తుతం కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా బ్లూ కోల్ట్స్ పోలీసులు స్పందించి, సంఘటన స్థలానికి చేరుకునే సమయం సగటున 07 నిమిషాలుగా వుంది.






ఈ బ్లూ కోల్ట్స్ విభాగానికి చెందిన పోలీసులు తమ విధుల్లో భాగంగా వారి వారి పరిధిల్లోని అన్ని వర్గాల ప్రజలను సమావేశపరిచి కమ్యూనిటీ మీటింగ్స్, ప్రస్తుతం సమాజంలో రోజురోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాలు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ నేరానికి గురైతే వెంటనే మొదటి గంటలోపే గోల్డెన్ అవర్ లో, 1930 కి ఫోన్ చేసి తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసేలా చర్యలు తీసుకునే అంశాలతో పాటు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే నష్టాలూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలిగే నష్టాలూ, మహిళల భద్రత, ఒంటరిగా ప్రయాణ సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సోషల్ మీడియా వేదికగా జరిగే మోసాలపై, నేరాల నియంత్రణ కొరకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు మరియు కమీషనరేట్ వ్యాప్తంగా పోలీసులు తీసుకుంటున్న సంస్కరణల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుంది. అంతేకాకుండా నేరాల నిరయంత్రణ మరియు ఛేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను స్థానిక ప్రజలకు వివరించడం, వాటి ఏర్పాటుకు కృషి చేస్తారు.అయితే గతంతో పోలిస్తే పోలీసుశాఖలో మహిళా పోలీసుల సంఖ్య క్రమంగా పెరగడం జరిగింది. అందుకుగాను మహిళా పోలీసుల వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకుగాను పోలీసు స్టేషన్లో నిర్వహించే విధులతోపాటూ, క్షేత్రస్థాయిలో సైతం విధులు నిర్వహించాలని ప్రస్తుత పోలీసుకమీషనర్ గౌష్ ఆలం నిర్ణయించారు. అందులో భాగంగా గత సెప్టెంబర్ నెల 26వ తేదీ నుండి కమీషనరేట్ వ్యాప్తంగా మహిళా పోలీసులను బ్లూ కోల్ట్స్ విధుల్లో వినియోగించే కార్యక్రమాన్ని సీపీ అధికారికంగా ప్రారంభించారు. అయితే మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు విధుల్లో భాగంగా నిర్వహిస్తున్న స్థానిక సమావేశాలు సత్ఫలితాలిస్తున్నవని, అన్నీ వర్గాల ప్రజలు పోలీసులకు సహకరిస్తున్నారని తెలిపారు. మహిళా పోలీసు కానిస్టేబుళ్లు, పురుష పోలీసులతో సమానంగా రాణిస్తున్నారన్నారు.

## అనంతగిరి ప్రదక్షిణకు భక్తుల ఆదరణ పెరుగుతోంది

**హైదరాబాద్ పెన్ పవర్:** వికారాబాద్ జిల్లా అనంతగిరిలో పురాణకాలం నుంచే కొనసాగుతున్న గిరి ప్రదక్షిణకు ఇటీవలి కాలంలో భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అనంతపద్మనాభ స్వామి సంపూర్ణ అనుగ్రహం లభిస్తుందనే విశ్వాసంతో భక్తులు పెద్దఎత్తున పాల్గొంటున్నారు.

అనంతగిరి కొండలపై విస్తరించిన ఔషధ మొక్కలు, ప్రకృతి సోయగాలు ఈ ప్రదక్షిణకు ప్రత్యేకతను తీసుకువస్తాయి. ఉదయం వేళ ఔషధ మొక్కలను తాకుతూ నడిచే సమయంలో ఎదురయ్యే స్వచ్ఛమైన గాలి ఆయుష్షును పెంచుతుందనే, ఆయురారోగ్యాలతో ఉంటారనే భక్తుల నమ్మకం బలంగా ఉంది. గిరి ప్రదక్షిణను ఎడమ వైపు నుండి కుడి వైపు దిశగా చేస్తూ మొత్తం 24 కిలోమీటర్ల మేర సాగుతుంది.

శారీరకంగా, ఆధ్యాత్మికంగా శ్రేయస్సునిచ్చే ఈ గిరి ప్రదక్షిణ ద్వారా శరీరంలోని కణాల పునరుత్పత్తి పెరుగుతుందని భక్తులు భావిస్తున్నారు. అనంతగిరి కొండలను రక్షించుకోవడమే లక్ష్యంగా కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 2019లో జరిగిన సంఘటనలను పరిగణనలోకి తీసుకుని, పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని గుర్తిస్తూ ఈ యాత్రను మరింత విస్తృతంగా చేపడుతున్నారు.

మొదట నలుగురు భక్తులతో ప్రారంభమైన ఈ గిరి ప్రదక్షిణ ప్రస్తుతం నాలుగు వేల మందికి పెరగడం గమనార్హం. రానున్న రోజులలో ఇంకా ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అనంతగిరి కొండలు అనంతపద్మనాభ స్వామి పేరుతో ప్రసిద్ధి చెందినప్పటికీ, ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం దేవుని పేరుపై భూసమస్యలు కొనసాగుతున్నట్లు తెలియజేశారు. ప్రకృతి, భక్తి, పర్యావరణ పరిరక్షణ కలిసిన ఈ గిరి ప్రదక్షిణ అనంతగిరిలో విశేషమైన ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతోంది.

## నెహ్రూ జన్మ దినోత్సవ వేడుక..



**హైదరాబాద్ పెన్ పవర్:** అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఘనంగా నెహ్రూ గారి చిత్ర పటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, వారిని నేడు సంరక్షిస్తే రేపటి దేశం బాగుంటుంది. చిన్నారుల పెంపకం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే దేశ భవిష్యత్తుపై చింత అక్కర్లేదు. అభం శుభం తెలియని బాలలకు బంగారు బాట పరవాలని నెహ్రూ గారు కలలు కన్నారని తెలిపారు. అందుకే నెహ్రూ ఆశయాలను ఆదర్శాలను స్మరించుకుంటూ పిల్లలంతా ఆయన అడుగు జాడల్లో నడవాలని నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఇలా పిల్లలతో చాచా నెహ్రూకు ఉన్న అనుబంధం గురించి ఎన్ని విషయాలైనా చెప్పవచ్చు. పిల్లలకు ఎంతో ఇష్టమైన నెహ్రూ మే 27, 1964 న కన్నుమూశారు. చిన్నారుల పట్ల ఆయనకు ఉన్న ప్రేమానురాగాలను గుర్తు చేసుకోవడానికి ఆయన పుట్టిన రోజైన నవంబర్ 14 న బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని వివరించారు.

## చట్ట ప్రకారమే పనులు చేపట్టండి

- మొదటి పేజీ తరువాయి

ప్రజల మన్ననలు పొందినప్పుడే అందరూ మీ పనితీరును ఆమోదిస్తారని పేర్కొంది. ఈ క్రమంలో చట్టబద్ధంగా.. పద్ధతి ప్రకారం ముందుకెళ్లాలని తెలిపింది. హైడ్రాకు వ్యతిరేకంగా రోజుకు 10కి తక్కువ కాకుండా వందల పిటిషన్‌లు దాఖలవుతుండటంతో మీ హాజరుకు ఆదేశించాల్సి వచ్చిందని.. మళ్లీ ఇలా పిలిపించే అవకాశం ఇవ్వకుండా విధులు నిర్వహించాలంది. రంగారెడ్డి జిల్లా ఖానామెట్ గ్రామంలోని తమ్మిడికుంట ట్యాంకు పునరుద్ధరణ పనుల్లో భాగంగా.. ఇతరుల భూముల్లో యథాతథస్థితి కొనసాగించాలన్న ఉత్తర్వులను ఉల్లంఘించడంపై దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌లపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. గత ఆదేశాల మేరకు ఆన్‌లైన్ ద్వారా విచారణకు హాజరైన హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను ఉద్దేశించి న్యాయమూర్తి ఘాటు వ్యాఖ్యలు చేశారు. చెరువుల పరిరక్షణకు చర్యలు చేపట్టడం మంచిదేనని అయితే దానికో పద్ధతంటూ ఉందని, చట్టప్రకారం చర్యలు ఉండాలని సూచించారు. కోర్టు ఉత్తర్వులు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయని, ఆచరణలో ఉల్లంఘన జరుగుతోందన్నారు. కోర్టు ఆదేశాల ప్రాధాన్యమేమిటో తమకు తెలుసని, వాటిని ఉల్లంఘిస్తే ఎలా స్పందించాలో కూడా తెలుసని న్యాయమూర్తి హెచ్చరించారు. ప్రజలు స్థిరాస్తుల్లో పెట్టుబడులు పెడతారని, ఎప్పుడో పంచాయతీలు అనుమతించిన లేఔట్లలో ప్లాట్‌లు తెలిసో తెలియకో కొని ఉంటారన్నారు. భారీ విస్తీర్ణంలో ఉన్నవారు కాకుండా కేవలం 50 నుంచి 100 గజాలు కొనుక్కుని.. చిన్నచిన్న షెల్టర్లు వేసుకుని ఉంటే.. వారాంతాల్లో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేస్తున్నారన్నారు. ఎఫ్‌టీఎల్‌లో కూడా పట్టా భూములుంటాయని, ఒకవేళ ఉంటే.. వాటిని కొనుగోలు చేయాలని ఇదే హైకోర్టులో మరో న్యాయమూర్తి తేల్చిచెప్పిన విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది తరుణ్ జి.రెడ్డి వాదనలు వినిపిస్తూ ఏప్రిల్‌లో కోర్టు ఆదేశాలు జారీ చేసినా హైడ్రా పనులు కొనసాగించిందన్నారు. పిటిషనర్లకు నోటీసులివ్వకుండా సరస్సు పనులు చేపట్టడంతో భూములు ముంపునకు గురయ్యాయన్నారు. పట్టా భూమా కాదా అని తేల్చడానికి హైడ్రాకు అధికారం లేదన్నారు.

**ప్రజారోగ్యం కోసమే: ఏవీ రంగనాథ్**

కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించాలన్న ఉద్దేశమే తమకు లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ న్యాయమూర్తికి విన్నవించారు. కోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే పనులను నిలిపివేయాలని తమ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. తమ్మిడికుంటలో వైద్య వ్యర్థాలు వేశారని, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వాటిని తొలగించినట్లు తెలిపారు. ఇదో డంపింగ్ యార్డులా మారుతోందని, వేల మంది నివాసం ఉంటున్నారని, నీటి కాలుష్యం ఏర్పడి పిల్లలు, ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. దీంతో కేవలం డంపింగ్‌ను తొలగించామన్నారు. హైడ్రాకు ప్రజల మద్దతు ఉందని, రోజూ వందల మంది తమను ఆశ్రయిస్తున్నారన్నారు. ఎప్పుడో ఇచ్చిన ఎఫ్‌టీఎల్ నోటిఫికేషన్‌ను పిటిషనర్లు సవాలు చేయలేదన్నారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ హైడ్రా చట్టప్రకారమే చర్యలు చేపట్టిందన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి విచారణను ఈనెల 27వ తేదీకి వాయిదా వేశారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను వైభవంగా నిర్వహిద్దాం

- మొదటి పేజీ తరువాయి

2047 పాలసీ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించుకోబోతున్నట్లు సీఎం తెలిపారు. డిసెంబరు 8న ప్రజాప్రభుత్వ రెండో వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలన్నారు. 'తెలంగాణ భవిష్యత్‌కు రోడ్‌మ్యాప్ రూపొందించుకోబోతున్నాం. ఈ పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుంది. దార్శనికపత్రంతో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుంది' అని వివరించారు. శాఖలవారీగా పాలసీలకు సంబంధించి సమ్మిట్‌లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శాఖలవారీగా పాలసీ డాక్యుమెంట్‌లను ఈ నెలాఖరులోగా సిద్ధం చేయాలన్నారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేశ్‌రంజన్, డీజీపీ శివధర్‌రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# నారాయణరావపేట మండలంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి పర్యటన

**సిద్దిపేట పెన్ పవర్:**మండలంలోని గుర్రాలగొంది గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెనూ ప్రకారం అన్నం, టమాటా పప్పు, సాంబారు, గుడ్డు వండినట్లుగా వంట సిబ్బంది తెలపగా ఆహార పదార్థాలను తనికి చేశారు. కూర నాణ్యత మెరుగుపరచాలని రుచికరంగా వండాలని సిబ్బందిని ఆదేశించారు. వడ్డించే ప్రక్రియను పరిశీలిస్తూ విద్యార్థుల హాజరు ప్రకారం ఆహార పదార్థాలు తయారుచేయాలనీ మొత్తం ప్రక్రియను ప్రిన్సిపల్ పర్యవేక్షణ చెయ్యాలని ఏ ఒక్క విద్యార్థికి ఎలాంటి కొరత లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. అన్నం తినేముందు విద్యార్థులు ప్రార్థన చేయించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. విద్యార్థులతో పలకరిస్తూ కడుపునిండా తినాలని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పారవేయ్యకుండా మొత్తం తినాలని శారీరకంగా దృఢంగా ఉంటేనే మానసిక ఆరోగ్యం గా ఉండి చదువుకోడానికి వీలుగా ఉంటుందని సూచించారు.







మండలంలోని జక్కాపూర్ గ్రామంలోగల ఐకేపి సెంటర్ లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

తేమశాతం తనికి చేశారు. తేమశాతం రాగానే వెంటనే గన్నీలలో నింపి లారీలలో లోడ్ చేయించాలని సెంటర్ సిబ్బంది నీ ఆదేశించారు. రోజు రెండు లారీల చొప్పున రామంచ గ్రామ హనుమాన్ మిల్ కు ధాన్యం పంపిస్తున్నామని సెంటర్ సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సెంటర్ లో అన్ని వసతులు కల్పించాలని కొనుగోలులో జాప్యం కాకుండా చూసుకోవాలి సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ మెడికల్ ఆఫీసర్ బాపురెడ్డి డ్రై డే కి వెళ్ళారని ఇతర సిబ్బంది సునీత, సుధారాణి ఫీల్డ్ కి వెల్లినట్లుగా సిబ్బంది తెలపగా ఆరా తీయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. ఏదో మొక్కుబడిగా ఓ పి రిజిస్టర్ రాస్తూ, ఫీల్డ్, మీటింగ్స్ పేరుతో విధులు నిర్వహించని యెడల కఠిన చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్‌హెచ్ఓ నీ ఫోన్ ద్వారా హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందివ్వడం కోసం తరుచు పి ఎచ్ సి నీ పర్యవేక్షణ చెయ్యాలని తహసిల్దార్ ను ఆదేశించారు.

# కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**,వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు.

శుక్రవారం మెట్ పల్లి మండలంలోని ఆత్మ నగర్,ఆత్మకూరు,జగ్గసాగర్, ఇబ్రహీంపట్నం మండలం లోని అమ్మక పేట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ

కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు.

కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. టార్పాలిన్, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు అవసరమైన మేరకు అందుబాటులో ఉండాలని నిర్వాహకులకు సూచించారు.

రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని, హమాలీల సమస్య లేకుండా తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని అన్నారు.

గ్రేడ్ ' ఏ ' రకానికి 2389/- రూ.

సాధారణ రకానికి 2369/- రూ.

సన్నరకం ధాన్యానికి క్వింట కు 500/- రూ. బోనస్ ప్రభుత్వం అందిస్తుందని రైతులకు తెలిపారు. పొలం నుండి ధాన్యం నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురాకుండా ధాన్యాన్ని తేమ శాతం 17% వచ్చేవరకు ఆరబెట్టాలని రైతులకు సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన వెంటనే నిర్వాహకులకు రైతు వివరాలు అందించాలని తెలిపారు.

ఈ పర్యటనలో మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డీవో రఘువరన్, ఎమ్మార్వోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పట్టణంలో సోమవారం నుంచి ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్ పెన్ పవర్:**:సుభాష్ రోడ్ నుంచి చేపల మార్కెట్ వరకు ఉన్న రహదారిపై ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని సోమవారం నుండి ప్రారంభించనున్నట్లు సిద్దిపేట ట్రాఫిక్ ఎస్ సి పి సుమన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ శరత్ కుమార్ ని కలిసి, అవసరమైన చర్యలపై చర్చించారు. మున్సిపల్ శాఖ, ట్రాఫిక్ శాఖ కలిసి సమర్థవంతంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. అంతేకాక, సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు రహదారి పై ఉన్న అన్ని విధాలా శాశ్వత మరియు తాత్కాలిక ఆక్రమణలను తొలగించే కార్యచరణను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ఎసిపి సుమన్ కుమార్ వ్యాపారులకు విజ్ఞప్తి చేస్తూ సోమవారం లోపు తమ ఆక్రమణలను పూర్తిగా తొలగించి సహకరించాలని, ప్రజలకు, వాహనదారులకు, పాదాచారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. ఫుట్పాత్లను వ్యాపార సామగ్రితో ఆక్రమించడం పూర్తిగా నిషేధించబడిందని స్పష్టం చేశారు. అదేవిధంగా త్వరలో వ్యాపారులతో ప్రత్యేక అవగాహన సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వ్యాపారులు రహదారి మీద సామగ్రిని ఉంచడం, ఫుట్పాత్లను ఆక్రమించడం తక్షణమే నిలిపివేయాలని కోరారు.

# జూబ్లీ గెలుపు... రేవంత్ రాజకీయాలకు మలుపు!

**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం దక్కించుకుంది. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి ఆదిత్యం ప్రదర్శిస్తూ వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ విజయాన్ని నమోదు చేశారు. అయితే ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాత్ర ఇప్పుడు కీలకంగా మారిందన్న చర్చ నడుస్తోంది. వాస్తవానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వచ్చిన తర్వాత దాదాపు పది రోజులపాటు కాంగ్రెస్ చర్చల్లోనే మునిగిపోయింది. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు అధిష్టానం అనుమతి కోసం ఢిల్లీ చుట్టు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక అప్పటికే బిఆర్ఎస్ పార్టీ ప్రచారానికి దిగిపోవడం, అభ్యర్థిని ప్రకటించడం, బిఫారం కూడా ఇచ్చేయటం వెనువెంటనే ఒక ప్రణాళిక ప్రకారం జరిగి పోయాయి. దీంతో పోల్చుకున్నప్పుడు కాంగ్రెస్ పార్టీ వెనకబడిన వాదన బలంగా వినిపించింది. ఇక ప్రచార సరళిలో కూడా బీఆర్ఎస్ పార్టీ నాయకులు దూకుడుగా వ్యవహరించారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు చాలా బలంగా ప్రభుత్వంపై ఎదురు దాడి చేశారు. అదేవిధంగా గతంలో తాము అమలు చేసిన పథకాలను ప్రచారంలోకి తీసుకురావడం ద్వారా ప్రజలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేశారు.

అయినప్పటికీ చివరి నాలుగు రోజులు అంటే ఎన్నికల పోలింగ్ కు ముందు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీనిలో



ప్రధానంగా సీఎం రేవంత్ రెడ్డి పాత్ర తిరుగులేదనే చెప్పాలి. బహిరంగంగా ప్రచారం చేయడంతో పాటు బహిరంగ సభల నిర్వహించారు. అదేవిధంగా మీడియా పాయింట్లలో విస్త ృతంగా ఆయన ప్రచారం చేశారు. పలు ఛానళ్లకు ఇంటర్వ్యూ కూడా ఇచ్చారు. తద్వారా అనూహ్యంగా చివరి నాలుగు రోజులు కాంగ్రెస్ పార్టీ పుంజుకుని బలమైన విజయాన్ని దక్కించుకునే విషయంలో రేవంత్ రెడ్డి కీలకపాత్ర పోషించారు అన్నది రాజకీయ వర్గాలు చెబుతున్న మాట.

ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఈ విజయం ప్రత్యక్షంగా నవీన్ యాదవ్ కు దక్కితే పరోక్షంగా ఈ విజయం రేవంత్ రెడ్డికే దక్కుతుందని పలువురు వ్యాఖ్యానిస్తుండడం గమనార్హం. ఇప్పటివరకు మంత్రులు సహా పార్టీ నాయకుల్లో రేవంత్ రెడ్డి పై ఉన్న అనుమానాలు, అసహనం, అసంత ృప్తి వంటివి పటాపంచలు అవుతున్నాయి అన్నది విశ్లేషకుల మాట. ఒక విజయంతో రేవంత్ రెడ్డి పుంజుకున్నారని కూడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఏదేమైనా జూబ్లీహిల్స్ విజయం కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఉత్సాహాన్ని తీసుకురావడంతో పాటు ప్రభుత్వం పై ఉన్న అనుమానాలను అదేవిధంగా అసంత ృప్తి అనే మాటను కూడా లేకుండా చేసిందన్నది విశ్లేషకుల అంచనా.

# నవంబరు.. నవీన్ యాదవ్... నాయకుడి రాత మార్చిన నెల



**హైదరాబాద్ పెన్ పవర్:**15/11/2023: అంటే సరిగ్గా రెండేళ్ల కిందట ఎన్నికల ముంగిట నవంబరు నెలలో అప్పటి టీపీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రతిపక్ష కాంగ్రెస్ లో చేరారు నవీన్ యాదవ్.

14/11/2205: జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఫలితం వెల్లడి. పార్టీలో చేరిన రెండేళ్లకే కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్న నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపు.

ఒకే వ్యక్తి విషయంలో ఈ మూడు పరిణామాలు నవంబరు నెలలోనే జరిగాయి. యాదృచ్ఛికమే అయినా ఆయన పుట్టుక సహా అన్నీ ఒకే నెలలో జరగడమే విచిత్రం. నవీన్ యాదవ్ పేరులో ఎన్ ఉన్నట్లే.. ఆయన జీవితంలోనూ ఎన్ తో మొదలయ్యే నవంబరు నెల చాలా కీలక పాత్ర పోషించింది.

**ఆ ఒక్క నిర్ణయం...**

నవీన్ యాదవ్ ఎంఐఎం తరఫున 2014లో జూబ్లీహిల్స్ నుంచి పోటీకి దిగి రెండో స్థానంతో సరిపెట్టుకున్నారు. 2018లో ఆ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఇండిపెండెంట్ గా బరిలో నిలిచారు. ఆ తర్వాత ఎంఐఎంకూ దూరం జరిగారు. అంతకుముందు రెండుసార్లు కార్పొరేటర్ గానూ ఓడిపోవడంతో ఓ విధంగా రాజకీయ చౌరస్తాలో ఉన్నారు. ఈ పరిస్థితి 2023 వరకు కొనసాగింది. ఏ పార్టీలోనూ చేరకుండా తటస్థంగా ఉండిపోయారు. 2023 నవంబరు 15న రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండి కాంగ్రెస్ అభ్యర్థి (అజహరుద్దీన్)కి మద్దతు ఇచ్చారు. అదే నవీన్ యాదవ్ జీవితంలో టర్నింగ్ పాయింట్ అనుకోవాలి.

**కేసులతో ఇబ్బందిపెట్టినా..**

2023 ఎన్నికలలో బీఆర్ఎస్ తరఫున జూబ్లీహిల్స్ లో గెలిచిన దివంగత మాగంటి గోపీనాథ్... రాజకీయంగా నవీన్ యాదవ్ వర్గాన్ని టార్గెట్ చేసి కేసులు పెట్టించారు. ఇది తీవ్ర వివాదాలకు దారితీసింది. అయితే, అదే గోపీనాథ్ మరణంతో జరిగిన ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ కు కాంగ్రెస్ టికెట్ రావడం, ఆయన గెలుపొందడం అనూహ్యం. ఇక గత ఎన్నికల్లో అజహర్ కు మద్దతుగా ఉండడం నవీన్ పట్ల సానుకూల అభిప్రాయం ఏర్పడేలా చేసింది.

**ఈ నవంబరులో...**

1983 నవంబరు నెలలో పుట్టి, 2023 నవంబరులో కాంగ్రెస్ లో చేరిన నవీన్ యాదవ్.. 2025 నవంబరులోనే ఎమ్మెల్యే అయ్యారు. రెండుసార్లు కార్పొరేషన్ ఎన్నికల్లో, రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడి... మరొక్క పరాజయం ఎదురైతే రాజకీయంగా వెనుకంజనే అనే పరిస్థితుల్లో నవంబరు 11న జరిగిన పోలింగ్ నవీన్ యాదవ్ జీవితంలో చెరిగిపోని ముద్రవేసింది. తాజాగా నవంబరు 14న వెలువడిన ఫలితాల్లో ఆయన గెలుపు ఓ మలుపుగా మిగిలింది.

## పాములపాడులో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం







**హైదరాబాద్ పెన్ పవర్:**పాములపాడులోని, గ్రంథాలయం శాఖ కార్యాలయంలో, గ్రంథాలయ అధికారి- సి.వి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం కార్యక్రమం పురస్కరించుకుని ఈరోజు బాలల దినోత్సవం %ఁ% భారతదేశపు తొలి ప్రధానమంత్రి స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి- ఇ.వి.నాగలక్ష్మి దేవి పూలమాలవేసి, నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యాధికారిణి ఈ.వి. నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ స్కూల్ ఇన్చార్జి హెచ్.ఎం- నిజాముద్దీన్, ఆయుర్వేద వైద్యురాలు- డి.సావిత్రి మరియు పాఠకులు రవి, పరమేష్ ,వీరన్న మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరిగిందని గ్రంథాలయాధికారి సి. వి.కృష్ణారెడ్డి తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు

**హైదరాబాద్ పెన్ పవర్::**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. జూబ్లీహిల్స్ ఓటర్ల తీర్పుని స్వాగతిస్తున్నాం. ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ గెలుపు కోసం శక్తి మేరకు నాయకులు, కార్యకర్తలు పని చేశారు. సంస్థాగతంగా ఎటువంటి లోపాలు ఉన్న రాష్ట్ర అధ్యక్షుడితో మాట్లాడుతామని అన్నారు.

## నర్సాపూర్ లో కవిత పర్యటన

**హైదరాబాద్ పెన్ పవర్:**నర్సాపూర్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత జనంబాట నిర్వహించారు. ఓ ప్రయివేటు స్కూల్లో విద్యార్థులతో కలిసి చిల్డ్రన్స్ డే వేడుకల్లో పాల్గొన్నారు. తరువాత అనంతరం రెడ్డిపల్లిలో రీజనల్ రింగ్ రోడ్డు భూ బాధితులతో భేటీ అయ్యారు.

## మెడికవర్ ఆసుపత్రిలో ప్రత్యేక ప్యాంక్రియాటిక్ క్లినిక్ ప్రారంభం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో యుక్త వయసులో ఉన్నవారికి ఇటీవల ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ గణనీయంగా వృద్ధి చెందుతున్న నేపథ్యంలో మెడికవర్ ఆసుపత్రిలో ప్రత్యేక ప్యాంక్రియాటిక్ క్లినిక్ ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణ లో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కేసులు ఇటీవల పెరుగుతున్న నేపథ్యంలో ఆదిలోనే క్యాన్సర్ ను గుర్తిస్తే నివారణ సులభద్రమవుతుందని అన్నారు. ఈ వ్యాధి ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనబడకపోవడం మూలంగా సమస్యను తీవ్రతరం చేస్తున్నట్లు వెల్లడించారు.మెడి కవర్ వైద్యుల పరిశీలనలో ఈ వ్యాధి లక్షణాలు, ప్రారంభ దశ గురించి అధ్యయనం చేసినట్లు తెలిపారు. సాధారణంగా కడుపునొప్పి బరువు తగ్గడం జీర్ణ సమస్యల లాంటి లక్షణాలతో ఈ వ్యాధి ప్రారంభమై తీవ్ర స్థాయికి చేరుకుంటుందని అన్నారు. ప్రతి ఏటా భారత్ లో సుమారు 15 వేల ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కేసులు నమోదు అవుతున్నాయని పేర్కొన్నారు. ఆధునిక జీవనశైలి అనారోగ్యకత ఆహారం ఊబకాయం ధూమపానం మద్యపానం చెక్కర వ్యాధి ప్రధాన కారకాలుగా నిపుణులు సూచిస్తున్నారు. ఇటీవల రెండు నెలల్లో మెడికవర్ వైద్య బృందం క్లిష్టమైన ప్యాంక్రియాటిక్ శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించి సత్ఫలితాలను సాధించినట్లు వెల్లడించారు.

## జూబ్లీహిల్స్ ఫలితంపై మంత్రి సీతక్క వ్యాఖ్యలు

హైదరాబాద్ పెన్ పవర్: జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించటంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. 10 ఏళ్లు రాష్ట్రానికి ఏమి చేయని బీఆర్ఎస్.. కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేసినా ప్రజలు విశ్వసించలేదన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి బీసీ బిడ్డ అని అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అన్నారు. కాంగ్రెస్ బుల్డోజింగ్ పార్టీ అని కేటీఆర్ ప్రచారం చేసినా ప్రజలు పట్టించుకోకుండా కాంగ్రెస్ కు పట్టం కట్టారని తెలిపారు.

### నైతిక విజయం నాదే: మాగంటి సునీత

హైదరాబాద్ పెన్ పవర్:జూబ్లీహిల్స్లో నైతిక విజయం తనదే అని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత అన్నారు. ఓ మహిళపై ముఖ్య మంత్రి సహా రాష్ట్ర క్యాబినెట్ మొత్తం దౌర్జన్యం చేసి గెలిచిందన్నారు. నియోజకవర్గంలో షేక్పేట, యూసఫ్గూడసహా చాలా చోట్ల బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేసి, ఓటర్లను భయపెట్టి పోలింగ్ను మేనేజ్ చేశారని ఆరోపించారు. ఇది నవీన్ యాదవ్ సొంత గెలుపు కాదని, రిగ్గింగ్, రౌడీలతో వచ్చిన విజయం అని సునీతమండిపడ్డారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ రిగ్గింగ్ చేసిందా..?



హైదరాబాద్ పెన్ పవర్:జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నిక ఫలితాలు ఈ రోజు వెలువడిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ మొదటి రౌండ్ నుంచీ ఆధిక్యం ప్రదర్శిస్తూ ఘన విజయం సాధించారు. ఇందులో భాగంగా... 25వేలకు పైగా మెజార్టీ సాధించారు! ఈ సందర్భంగా... విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు ఈ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆరెస్ అభ్యర్థి మాగంటి సునీత సంచలన ఆరోపణలు చేశారు.అవును.. జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికలో ఓటమి పాలైన బీఆరెస్ అభ్యర్థి మాగంటి సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ కి పాల్పడిందని అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె... గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఉప ఎన్నిక జరిగిందని.. నాలుగు నెలలుగా జూబ్లీహిల్స్ లో రౌడీయిజాన్ని అంతా చూశారని అన్నారు. ఒక మహిళ పట్ల ఇలా వ్యవహరించడం ఫస్ట్ టైం అని అన్నారు.నాలుగైదు పార్టీలు నిలబడితేనే తన భర్తకు 16వేలకు పైగా మెజారిటీ వచ్చిందని.. ఈసారి ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ కి వచ్చిన మెజారిటీ రౌడీయిజంతో వచ్చిందని.. స్వతహాగా తెచ్చుకున్నది కాదని సునీత ఆరోపించారు. ఈ ఎన్నికల్లో రౌడీయిజం గెలిచిందనేదానికి తనకు సంబంధం లేదని.. అది గెలుపే కాదని.. కానీ, నైతికంగా మాత్రం తానే గెలిచానని ఆమె అన్నారు.అధికారంలో ఉన్న పార్టీ బయట రిగ్గింగ్ చేసిందని, లోపల ర్యాగింగ్ చేసిందని సునీత ఆరోపించారు. ఇది గొప్ప గెలుపు కాదని.. రౌడీయిజంతో వచ్చిన గెలుపని సునీత ఘాటుగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో ఎంతో అప్రజాస్వామికంగా ఈ ఎన్నిక జరిగిందని చెప్పుకొచ్చారు.మరోవైపు... ప్రతి సర్వే బీఆరెస్ గెలుస్తుంది అని చెప్పిందని.. కానీ చివరి మూడు రోజులు ఏమి జరిగిందో అందరికీ తెలుసని.. కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం బీఆరెస్ మాత్రమే అని అర్థం అయిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు 7 ఉప ఎన్నికలు జరిగితే మేము ఐదు చోట్ల గెలిచామని.. కాంగ్రెస్ ఒకటి కూడా గెలవలేదని.. జీ.హెచ్.ఎం.సీ ఎన్నికల్లో కాంగ్రెస్ రెండు సీట్లు మాత్రమే గెలిచిందని.. అయినా 2023లో అధికారం లోకి వచ్చింది.. ఇది కామన్ అని వ్యాఖ్యానించారు.

# తేజస్వీ యాదవ్ కు మరోసారి నిరాశ... 'జంగల్ రాజ్'.. ప్లస్సా.. మైనస్సా..?



హైదరాబాద్ పెన్ పవర్:బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి నుంచి సంచలన విజయం నమోదవుతోంది! మార్పు మొదలైంది అంటూ మహాగట్ బంధన్ చేసిన ప్రచారం పాచిక పారలేదు! బీహార్ లో "నిమో" కాంబో విజయఢంకా మోగించింది. మరోవైపు ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కు మరోసారి నిరాశ ఎదురైంది. మహాగట్ బంధన్ నుంచి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రచారం జరిగినప్పటికీ తేజస్వీ యాదవ్ ఆర్జేడీ పెర్ఫార్మెన్స్ ఇప్పుడు సంచలనంగా మారింది.

అవును... ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కు మరోసారి నిరాశ ఎదురైంది. సుమారు దశాబ్దానికి పైగా శ్రమించినా ఫలితం దక్కడం లేదు. ఈ క్రమంలో తాజా ఎన్నికలో కూటమి ఘోరంగా ఓటమి పాలవ్వడంతో ఆయన రాజకీయ భవిష్యత్తు సందిగ్ధంలో పడిందనే కామెంట్లను సొంతం చేసుకుంటుంది. కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్నా పెద్దగా లాభించలేని పరిస్థితి. కాగా... 2015లో నీతీశ్ కుమార్ తో కలిసి పోటీచేసిన తేజస్వీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహించారు.

### తేజస్వీ యాదవ్ కు 'జంగల్ రాజ్'.. ప్లస్సా.. మైనస్సా..?

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తేజస్వీ యాదవ్ కు మరోసారి నిరాశ ఎదురవ్వడంతో ఓ ఆసక్తికరమైన చర్చ తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... తేజస్వీ యాదవ్ కు జంగల్ రాజ్ ప్లస్సా.. మైనస్సా.. అనే చర్చ ఇప్పుడు బలంగా సాగుతోంది. ఈ క్రమంలో.. తేజస్వీకి జంగల్ రాజ్ మైనస్ అని ఒకరంటే.. ఆయన పేరు వాడుకోకపోవడం కూడా ఓటమికి ఒక కారణం అని మరికొందరు అంటున్నారు. అదేమిటో ఇప్పుడు చూద్దాం...!

తేజస్వీ యాదవ్ తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్ పాలనా కాలాన్ని జంగల్ రాజ్ గా పోలిస్తారు రాజకీయ ప్రత్యర్థులు. ఆయన పాలనా కాలంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని.. అశాంతి, హింస రాజ్యమేలా యని అంటారు. ఈ ఎన్నికల ప్రచారంలో మోడీ, అమిత్ షాలు ఈ విషయాన్ని పదే పదే ప్రస్తావించారు.. అప్పట్లో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను, కష్టాలను గుర్తుచేశారు. ఇదే తేజస్వీకి పెద్ద నష్టం కలిగించిందని అంటున్నారు.మరోవైపు లాలూ ప్రసాద్ యాదవ్ పాలన జంగల్ రాజ్ గా పేరు తెచ్చుకున్నప్పటికీ.. అప్పట్లో పేద వర్గాలకు ప్రాధాన్యత లభించిందని.. సామాజిక న్యాయం పేరుతో అనేక కొత్త పథకాలు తీసుకొచ్చారని.. అయితే, తన తండ్రి వారసత్వాన్ని తేజస్వీ పెద్దగా చెప్పుకోలేదని.. ప్రచారంలో ఆయన పేరు పెద్దగా ప్రస్తావించకపోవడంతో అది నష్టాన్ని కలిగించిందని మరో వెర్షన్ వినిపిస్తోంది.

### ఎన్డీయేకు బలంగా మారిన మహిళా పథకాలు!:

వీటికి తోడు ఈ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు ముఖ్యమంత్రి మహిళా రోజ్ గార్ పథకం కింద సుమారు 21 లక్షలమంది మహిళలకు వారి ఖాతాల్లో రూ.10వేల చొప్పున జమచేయడం ఎన్డీయే కూటమికి బాగా కలిసొచ్చిందని అంటున్నారు. స్వయంఉపాధి పథకంలో ప్రతిభ ప్రదర్శించిన వారికి రూ.2 లక్షల చొప్పున రుణాలిచ్చే పథకాల ప్రభావంతో మెజార్టీ మహిళా ఓటర్లు ఎన్డీయేకు ఓటు వేశారని అంటున్నారు.

### ఎన్డీయేకు దగ్గరైన అగ్రవర్ణాలు.. ఆర్జేడీకి దూరమైన యాదవేతరులు!:

వాస్తవానికి బీహార్ లో అగ్రవర్ణాల మద్దతు గతంలో కాంగ్రెస్ కు ఉండేది! అయితే ఈ సారి ఆ వర్గాల ఓటర్లు బీజేపీ వైపు మళ్లారని అంటు న్నారు. దీంతో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్నా అది కూడా తేజస్వీని కాపడలేకపోయిందని చెబుతున్నారు. దీనికితోడు.. ఆర్జేడీ 52 సీట్లు యాదవులకే కేటాయించింది. దీంతో.. ఈ విషయం ఇతర వర్గాలను అసంతృప్తికి గురి చేసింది. ఇది యాదవేతరులను ఏకం చేసిందని అంటున్నారు.

### ఫ్యామిలీ కంచుకోటలో ఎమ్మెల్యేగా గెలుపు!:

మరోవైపు మహాఘట్ బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్.. కుటుంబ కంచు కోట అయిన రఘోపూర్ లో 11,000 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. రాఘోపూర్ ఆర్జేడీకి బలమైన స్థానం. గతంలో ఇక్కడ నుంచి తేజస్వి యాదవ్ తండ్రి, ఆర్జేడీ వ్యవస్థాపకుడు లాలూ ప్రసాద్ యాదవ్.. అతని తల్లి రబ్రీ దేవి విజయం సాధించారు. తేజస్వి 2015 నుండి ఈ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# హైదరాబాద్ లో ఆ రెండు పొలిటికల్ ఫ్యామిలీలు కనుమరుగైనట్లేనా?





**హైదరాబాద్ పెన్ పవర్:**కాలానికి మించిన శక్తి మరి దేనికి ఉండదనే చెప్పాలి. కాలమహిమ అన్న మాట ఊరికే అనరన్నట్లుగా అనిపిస్తుంది హైదరాబాద్ రాజకీయాలను చూసినప్పుడు. ఒకప్పుడు తిరుగులేని అధిక్యతను ప్రదర్శించిన నేతలు.. ఆ తర్వాతి కాలంలో వారి కుటుంబాలు ఆ పరంపరను కొనసాగించలేక కనుమరుగవుతుంటారు. ఇప్పుడు అలాంటి పరిస్థితే హైదరాబాద్ లోని రెండు బలమైన రాజకీయ కుటుంబాలకు ఎదురైనట్లుగా చెప్పాలి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాగంటి సునీత రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారినట్లుగా చెప్పాలి.

హైదరాబాద్ మహానగర పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరుగులేని అధిక్యతను ప్రదర్శించేవారు దివంగత మాగంటి గోపీనాథ్. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఆయన ప్లానింగ్ ఎంత పక్కాగా ఉంటుందనటానికి ఆయన ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలవటమే నిదర్శనంగా చెప్పొచ్చు. అలాంటి ఆయన అనారోగ్యంతో కాలం చేయటం.. ఈ నేపథ్యంలో వచ్చిన ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతకు టికెట్ ఇచ్చారు. మాగంటి పరంపరను ఆమె కొనసాగిస్తారన్న ప్రచారం భారీగా జరిగింది. అయితే.. అదేమంత తేలికైన విషయం కాదన్న విషయం తాజాగా వెలువడుతున్న ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

తాజా ఓటమితో మాగంటి సునీత రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడినట్లే చెప్పాలి. మాగంటి గోపీనాథ్ కు సునీతకు మధ్యనున్న తేడా తాజా ఎన్నికల ఫలితాల్లో కొట్టొచ్చినట్లుగా కనిపించిన పరిస్థితి. దాదాపు కొన్నేళ్లుగా జూబ్లీహిల్స్ లో తనకు తిరుగులేదన్నట్లుగా వ్యవహరించిన మాగంటి ఫ్యామిలీకి తాజా ఓటమి.. వారి కుటుంబానికి రాజకీయంగా గడ్డు పరిస్థితి తీసుకొచ్చి పెడుతుందన్న విషయాన్ని వారు గుర్తించక తప్పని పరిస్థితి.

హైదరాబాద్ లోని మరో రాజకీయ కుటుంబం ఉంది. షెడ్యూల్ కూలాలకు చెందిన బీఆర్ఎస్ నేత సాయన్న పేరు చెప్పినంతనే కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం గుర్తుకు వస్తుంది. టీడీపీలో ఉన్న ఆయన ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాలతో బీఆర్ఎస్ (ఆయన చేరినప్పుడు టీఆర్ఎస్) లో బలమైన నేతగా.. అదేసమయంలో గ్రేటర్ పరిధిలో తిరుగులేని అధిక్యతను ప్రదర్శించిన పరిస్థితి. 2023 ఎన్నికలకు కాస్త ముందుగా అనారోగ్యంతో హటాత్తుగా మరణించిన సాయన్న స్థానంలో ఆయన కు కుమార్తెను బరిలోకి దించారు. కేసీఆర్ ఇమేజ్ కు ఏ మాత్రం తగ్గకుండా ఎమ్మెల్యేగా గెలవటం అంతతేలియై కు.

అయితే.. ఇదంతా జరిగిన కొద్దీ రోజులకే ర్నో ప్రమదం ఎమ్మెల్యే లాస్య నందిత మరణించారు. దీంతోమరోసారి ఆ కుటుంబానికి చెందిన వారికే కంటోన్మెంట్ ఎమ్మెల్యేకు టికెట్ కేటాయించిన బీజేపీ.. తమ అభ్యర్థి ఉత్తినే గెలుస్తాడని భావించారు. అందుకు భిన్నంగా సాగి.. కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థిగా బరిలోకి దిగారు శ్రీగణేశ్. నిజానికి కాంగ్రెస్ లో చేరటానికి ముందంతా అయన బీజేపీలో ఉండేవారు.ఎప్పుడైతే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మారారో.. ఆయన తీరు మారింది.మొత్తంగా రెండు ఉప ఎన్నికలు హైదరాబాద్ లో పేరు మోసిన రెండు రాజకీయ కుటుంబాలకు తీరని కష్టాన్ని.. తిరుగులేని అధిక్యతకు గండి పడేలా చేసిందని చెప్పాలి. తమ కనుసైగతో నియోజకవర్గాన్ని శాసించిన ఇద్దరు నేతలు.. వారు అనూహ్య రీతిలో కాలం చేసిన తర్వాత.. వారి కుటుంబాలు రాజకీయ ప్రాముఖ్యతను కోల్పోయిన తీరు చూస్తే.. కాలమహిమ కాకుండా ఇంకేం ఉంటుంది. ఇప్పటికే కంటోన్మెంట్ నియోజకవర్గంలో సాయన్న కుటుంబం తన ఛరిష్మాను కోల్పోతుంటే.. ఇప్పుడు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో మాగంటి కుటుంబానికి అలాంటి పరిస్థితే నెలకొందన్న మాట వినిపిస్తోంది. బ్యాడ్ లక్ అంటే వీరిద్దరూ ఒకే పార్టీకి చెందిన వారు కావటం గమనార్హం.

# ఇకపై 'కల్వకుంట్ల' కవిత కాదా..?



**హైదరాబాద్ పెన్ పవర్:**సాధారణంగా భారతీయ సంప్రదాయంలో వివాహం అయిన అనంతరం మహిళలు తమ భర్త ఇంటిపేరును స్వీకరించడం తెలిసిందే. అయితే రాజకీయాల్లో పెద్ద పెద్ద పదవుల్లో ఉన్నవారి కుమార్తెలు వారి పుట్టింటి పేరునే కంటిన్యూ చేస్తుంటారు. ఉదాహరణకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల, కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితను చెప్పుకోవచ్చు. అయితే ఇప్పుడు కవిత తన పుట్టింటి నుంచి వచ్చిన ఇంటి పేరును వదులుకోనున్నారనే ప్రచారం ఓ వర్గం మీడియాలో చక్కర్లు కొడుతోంది.అవును... బీఆరెస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుమార్తె.. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన ఇంటి పేరును తొలగించుకుని.. ఆమె తన భర్త అనిల్ కుమార్ ఇంటిపేరు 'దేవనపల్లి'గా మార్చుకుని.. ఇకపై తనను తాను దేవనపల్లి కవితగా మార్చుకుంటుందని కథనాలొస్తున్నాయి. ఈ నిర?యం వెనుక పలు కీలక కారణాలు ఉన్నాయని అంటున్నారు.

వాస్తవానికి బీఆరెస్ నుంచి బయటకు వెళ్లిన తర్వాత కవిత తన తండ్రి ఇంటిపేరును పెట్టుకోవడం ద్వారా ఆమె తిరిగి బీఆరెస్ వైపు చూసే అవకాశాలున్నాయనే ప్రచారం జరుగుతుందని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే... ఈ విమర్శలను తిప్పికొట్టడానికి ఆమె ఇకపై తన భర్త ఇంటిపేరును పెట్టుకోవాలని నిర?యించుకున్నట్లు చెబుతున్నారు. తద్వారా రీబ్రాండింగ్ దిశగా ఆలోచిస్తున్నారని చెబుతున్నారు.కాగా... గత నెలలో కవిత ఒక కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... ప్రజల్లోకి వెళ్తూ నాలుగు నెలలపాటు యాత్ర చేపడుతున్నట్లు ఆమె అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు పోస్టర్ లాంచ్ చేసిన అనంతరం ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్యమ కారులు, అమరవీరుల త్యాగాలకు అర్థం ఉండాలంటే సామాజిక తెలంగాణ రావాలని.. అందుకే యాత్రను చేస్తున్నట్లు తెలిపారు.

అయితే ఈ యాత్రలో తన తండ్రి, బీఆరెస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫొటో ఉండబోదు అని ఆమె స్పష్టం చేశారు. అయితే... ఇది కేసీఆర్ ను అగౌరవపరిచే ఉద్దేశం ఎంతమాత్రం కాదని.. కేసీఆర్ లేకుండా తెలంగాణ ఉద్యమం, తెలంగాణ లేదని చెబుతూ... కాకపోతే చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే మనస్తత్వం తనకు లేదని.. ఆ చెట్టు కింద దుర్మార్గులు ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే "కల్వకుంట్ల" ఇంటిపేరునూ మార్చుకోనున్నారని అంటున్నారు!

# పోలీసుల తో పరాచకాలా.. సరదా తీరిందా..?




**హైదరాబాద్ పెన్ పవర్:**ఇటీవల కాలంలో బైక్ నెంబర్ ప్లేట్స్ పై రకరకాల కొటేషన్లు, కామెంట్లు రాయడం.. ట్రాఫిక్ పోలీసులకు సవాళ్లు చేస్తుండటం.. సోషల్ మీడియాలో వీటికి సంబంధించిన పోస్టులు పెట్టడం కొంతమందికి ఫ్యాషన్ గా మారిపోయింది! తీరా పోలీసులకు దొరికిన తర్వాత.. క్షమాపణలు చెప్పుకుని, షేమ్ అవ్వాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో తాజాగా తమను సవాల్ చేసిన ఓ కుర్రాడి సరదా తీర్చేశారు పోలీసులు! దీనికి సంబంధించిన సోషల్ మీడియా పోస్టులు వైరల్ గా మారాయి.అవును... పోలీసులతో పరాచకాలు ఆడాలని నిర్ణయించుకున్నాడు ఓ యువకుడు! అనుకున్నదే తడవుగా 'దమ్ముంటే పట్టుకోండి' అంటూ పోలీసులకు సవాల్ విసిరాడు. అది కాస్తా నెట్టింట వైరల్ గా మారింది. ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న పోలీసులు.. 'మేము పట్టుకోగలం, పట్టుకుంటాం' అంటూ స్పందించారు. సవాల్ చేసిన గంటల వ్యవధిలోనే అతడ్ని పట్టుకుని ఓ వీడియో తీయించారు. ఇప్పుడు అదీ వైరల్ గా మారింది.వివరాల్లోకి వెళ్తే... మహారాష్ట్రలోని పూణెలో ఓ యువకుడు తన కవాస్కీ నింజా బైక్ కు "విల్ రన్" అనే నెంబర్ ప్లేట్ పెట్టాడు.. దాన్ని వీడియో తీసి నెట్టింట పోస్ట్ చేశాడు! దమ్ముంటే పట్టుకోండి అంటూ మరో కుర్రాడు ఆ బైక్ ని వైరల్ చేశాడు. దీంతో ఆ పోస్ట్ అటు తిరిగి ఇటు తిరిగి పూణే పోలీసుల దృష్టిలో పడింది. ఆ పోస్టుకు 'మేము పట్టుకోగలం, పట్టుకుంటా' రిప్లై ఇచ్చారు.అలా రిప్లై ఇచ్చిన కొన్ని గంటల్లోనే సదరు యువకుడిని గుర్తించి పట్టుకున్నారు. ఇదే సమయంలో ఆ వీడియోను పోస్ట్ చేసిన అతని స్నేహితుడిని గుర్తించారు. ఈ సందర్భంగా సదరు యువకుడితో క్షమాపణ వీడియోను చేయించి పోస్ట్ చేశారు. 'వీధులు ఆట స్థలాలు కాదు' అంటూ పోలీసులు రియాక్ట్ అయ్యారు. దీనికి సంబంధించిన పోస్టులు నెట్టింట వైరల్ గా మారాయి!